Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 128 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 22 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 128 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 22 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

## ఏపీలో ఆపరేషన్ గరుడ

- ఖంగుతిన్న మెడికల్‌షాప్ యజమానులు
- ఐజీ ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు మెడికల్ షాప్‌లపై దాడులు
- మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు తనిఖీలు



**అమరావతి**

ఏపీలో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది. ఆపరేషన్ గరుడ లో భాగంగా డీజీపీ ఆదేశాల మేరకు ఐజీ ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయి. డ్రగ్స్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాప్స్, ఏజెన్సీస్‌పై అధికారులు దాడులు చేస్తున్నారు. - మిగతా3లో



## వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం

- అంతర్గత భద్రత పటిష్టతకు కట్టుదిట్టమైన చర్యలు
- 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తాం
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుంది
- దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

## ఎవరూ అపచారం చేయొద్దు



- ప్రాణదానం ట్రస్టుని నేనే ప్రారంభించా..
- అప్పుడే వెంకటేశ్వర స్వామి మహిమ ఏంటో అందరికీ తెలిసింది..
- ప్రతి ఏటా అన్నదానంకు విరాళం అందిస్తున్నా
- ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం ట్రస్ట్‌కు ఇప్పటి వరకు రూ. 2,200 కోట్ల విరాళాలు అందాయి
- భక్తులకు అన్నప్రసాద వితరణ చెయ్యడం ద్వారా చాలా తృప్తి కలుగుతుంది

**తిరుమల**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన మనుమడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయన కుటుంబం తో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ తన జీవితంలో వెంకటేశ్వర స్వామి పవిత్రతను తలుచుకుని ముందుకు వస్తానని.. తన మనువడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కులదైవమైన స్వామి వారీ ఆశీస్సులు పొందడానికి వచ్చామన్నారు. ప్రతి ఏటా అన్నదానంకు - మిగతా3లో

## స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు



- మంత్రి నారాయణ కీలక ఆదేశాలు
- ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయి
- రోడ్ల విస్తరణ చేయాల్సి ఉంది
- ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉంది
- గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారు

**విశాఖపట్నం**

భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## ప్రజలకు కూల్ న్యూస్

- ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడి
- కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు
- మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి
- వర్షాలు పడిన తర్వాత ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన



**విశాఖపట్నం**

వేసవి కాలం ఇంకా ప్రారంభం కాలేదు. అప్పుడు ఎండలు దంచి కొడుతోన్నాయి. అలాంటి వేళ.. ఏపీ ప్రజలకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం కూల్ న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని శుక్రవారం వెల్లడించింది. రేపు అంటే.. శనివారం ఈ వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని పేర్కొంది. ఇప్పుడే ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు పడిన తర్వాత - మిగతా3లో



## హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ

- సీడీలు ప్రదర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ
- ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన
- మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాల
- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!



## అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి

- కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు
- మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది
- ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోంది

## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'



- "2025 బడ్జెట్ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయి
- ప్రతిపక్షం లేని శాసన సభ సమావేశాలు చప్పగా సాగాయి
- ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్ళలేదు.
- సమావేశాలు కూటమి నేతలు ఒకరినొకరు పొగుడుకోవడానికే సరిపోయింది
- ఒక్క క్వింటా మిర్చిని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు
- బెల్ట్ షాపులు ఊరూరా ఉన్నాయి.

## పోసానికి బెయిల్ మంజూరు



### సీఐడీ కేసులో పోసానికి బెయిల్ ముంజూరు

**గుంటూరు**

ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ కేసులో పోసానికి బెయిల్ ముంజూరు చేసింది. ఈ మేరకు పోసాని బెయిల్ పిటిషన్ శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన గుంటూరు కోర్టు.. బెయిల్ ను మంజూరు చేసింది. బుధవారం నాడు పోసాని బెయిల్ పిటిషన్ పై తీర్పును వాయిదా వేసిన కోర్టు.. ఈరోజు(శుక్రవారం) బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. - మిగతా3లో

# ఎవరూ అపచారం చేయొద్దు..

-మొదటిపేజీ తరువాయి

విరాళం అందిస్తున్నామని, ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం ట్రస్ట్‌కు ఇప్పటి వరకు రూ. 2,200 కోట్ల విరాళాలు అందాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

ప్రాణదానం ట్రస్టుని నేనే ప్రారంభించా..


భక్తులకు అన్నప్రసాద వితరణ చెయ్యడం ద్వారా చాలా తృప్తి కలుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రాణదానం ట్రస్ట్‌ను తానే ప్రారంభించానని, తిరుపతిలోని అన్ని అస్పత్రుల ద్వారా రాయలసీమలో వుండే అందరికీ వైద్యం అందించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రపంచంలో వున్న వైద్యులు తిరుపతిలోని ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించి.. స్వామి వారిని దర్శించుకోవాలని అన్నారు. తిరుమల ఉన్న ప్రాంతం ఏడుకొండలు.. గతంలో కొందరు ఐదు కొండలు అంటే.. తాను పోరాటం చేసి.. కాలినడకన తిరుమలకు వచ్చి మొక్కలు చెల్లించానన్నారు. ప్రజాహితం కోసం పని చేస్తే తనపై 27 క్లైమోర్ మైన్లతో దాడి చేశారని, శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డానని చెప్పారు. ఆ ప్రమాదం చూసిన తరువాత వెంకటేశ్వర స్వామి మహిమ ఏంటో అందరికీ తెలిసిందన్నారు.

## ఎవరూ అపచారం చేయొద్దు..

తిరుమల్లో ఎవరు అపచారం చెయ్యొద్దని సీఎం చంద్రబాబు సూచించారు. తిరుమల నుంచి ప్రక్షాళన ప్రారంభిస్తానని చెప్పి.. ఇక్కడ నుంచే ప్రక్షాళన ప్రారంభించానన్నారు. అలిపిరి వద్ద గత ప్రభుత్వంలో ముంతాజ్,ఎమర్,దేవాలోక్ హెూటల్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని, వాటి అనుమతులను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఏడుకొండలకు అనుకోని ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వమని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు,అధికారులు అందరూ కలిసి తిరుమల పవిత్రను కాపాడాలన్నారు. దేశ వ్యాప్తంగా వున్న శ్రీవారి ఆస్తులను కాపాడుతామని, తిరుమల్లో అన్యమతస్థులు పని చెయ్యకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశంలో వున్న అన్ని రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. విదేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక ట్రస్టు..

అమరావతిలో శ్రీవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించామని, కళ్యాణం నిర్వహణతో అమరావతి పనులను ప్రారంభించామని సీఎం చంద్రబాబు తెలిపారు.



రాష్ట్రంలో ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక ట్రస్టు ప్రారంభిస్తున్నామని, ఈ ట్రస్టుకు వచ్చిన విరాళాలతో పాటు శ్రీవాణి ట్రస్టుకు వచ్చిన విరాళాలతో ఆలయాలను నిర్మిస్తామన్నారు. శ్రీవారి సేవను మరింత విస్తరిస్తామని, వెంకటేశ్వర స్వామి ఆలయాల నిధి పేరుతో నూతన ట్రస్టుని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

తిరుమల వెంకన్నను దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

తిరుమల

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తన సతీమణి శ్రీమతి భువనేశ్వరి, కుమారుడు మరియు ఏపీ హెచ్ఆర్డీ మంత్రి లోకేష్, కోడలు శ్రీమతి బ్రహ్మిణి, మనవడు చి.దేవాన్ష్ తో కలిసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ముఖ్యమంత్రివర్యులు ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, అర్చకులు కలిసి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ వకుళమాతను, ఆలయ ప్రదక్షణగా వచ్చి విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, భాష్యకార్ల సన్నిధి, యోగనరసింహస్వామివారిని దర్శించుకుని హుండిలో కానుకలు సమర్పించారు. శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రివర్యులకు స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు. తరువాత రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, విశ్వావసు నామ సంవత్సర పంచాంగం, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను చైర్మన్, ఈవోలు అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీమతి పనబాక లక్ష్మీ, ఎం.శాంతా రామ్, నన్నూరి.నర్సిరెడ్డి, జీ. భాను ప్రకాష్ రెడ్డి, ఎస్ .నరేష్ కుమార్, పి.రామమూర్తి, సౌరభ్ హెచ్.బోరా, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు..

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని అన్నారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు.

ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

టౌన్ ప్లానింగ్‌పై చర్చ..

టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన




నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు.

కీలక నిర్ణయాలు తీసుకున్నాం: కొణతాల రామకృష్ణ

వైజాగ్ అభివృద్ధిపై ఇవాళ జరిగిన సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్ పక్కాగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు.

పల్లా శ్రీనివాసరావు ఏమన్నారంటే..

భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లుగానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ప్లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# ప్రజలకు కూల్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన ఏపీ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

మరోవైపు ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఏర్పడిన ద్రోణి బలహీన పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో వాతావరణం మారనుంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.ఇక దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. ఇంకోవైపు తెలంగాణలో సైతం వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మార్చి 21 నుంచి 23వ తేదీ వరకు మూడు



రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాని సూచించింది. ఇక వర్షాల కారణంగా.. వేడి తీవ్రతే కాదు.. వడగాలులు సైతం తగ్గుతాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు.

## పోసానికి బెయిల్ మంజూరు

-మొదటిపేజీ తరువాయి

ప్రముఖ రచయిత,నటుడు పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈనెల 21కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోసాని బెయిల్ పిటిషన్‌పై రెండ్రోజుల క్రితం విచారణ జరగగా .. న్యాయస్థానం ఇవ్వాల్టికి వాయిదా వేసింది. కోర్టు ఉత్తర్వుల మేరకు.. గుంటూరు జిల్లా జైలులో ఉన్న ఆయన్ను మంగళవారం కస్టడీలోకి తీసుకున్న సీఐడీ పోలీసులు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ కార్యాలయంలో ఉ.11 గంటల నుంచి మ.2 గంటల వరకు విచారించారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఫర్ ప్రొహిబిషన్/ఎక్సైజ్ కోర్డులో హాజరుపరిచారు. అక్కడ్నుంచి పోసానిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకి తరలియిచారు. ఈ కేసులో బుధవారం కోర్టులో విచారణ జరిగింది. శుక్రవారం తిరిగి విచారించిన కోర్టు.. పోసానికి బెయిల్ మంజూరు చేసింది.

### ఫిబ్రవరి 26వ తేదీ అరెస్టు.. ఆపై వేధింపులు

కాగా, ఫిబ్రవరి 26వ తేదీని పోసానిని హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. అనంతరం కూటమి సర్కార్ ఆదేశాలతో రోజుకో కేసు పెట్టి పోసానిని వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తూ తమ అహంకార పూరిత వైఖరిని ప్రదర్శిస్తోంది కూటమి ప్రభుత్వం. పోసానికి ఆరోగ్యం బాగోలేకపోయినా వరుస కేసులు పెట్టి మానవత్వం లేకుండా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ 19 కేసులు పెట్టింది కూటమి ప్రభుత్వం.

## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'

**గుంటూరు** : విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సాంస్కృతి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేదని, ఆయన ఆ పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారని మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలపై అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. "2025 బడ్జెట్ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయి. ప్రతిపక్షం లేని శాసన సభ సమావేశాలు చప్పగా సాగాయి. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్ళలేదు. వైఎస్సార్‌సీపీ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక భయంతో ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు. సమావేశాలు కూటమి నేతలు ఒకరినొకరు పొగుడుకోవడానికే సరిపోయింది. శాసన మండలిలో ప్రతిపక్షం ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను మండలిలో మా సభ్యులు ఎండగట్టారు. ఒక్క క్వింటా మిర్చిని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. బెల్ట్ షాపులు ఊరూరా ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ఎంతో దౌర్భాగ్యపు స్థితిలో పని చేస్తుందో స్వంత పార్టీ సభ్యులే శాసన సభలో చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు దొంగచాటుగా సంతకం చేయాల్సిన అవసరం ఏముంది. ప్రతిపక్షం హెూదా ఇవ్వండి. స్పీకర్ అయన్నపాత్రుడు వైఎస్ జగన్ గురించి ఏవిధంగా మాట్లాడారో అందరూ చూశారు. అచ్చెన్నాయుడు ఏటువంటి వ్యాఖ్యలు చేశారో అందరికి తెలుసు. ప్రజా సమస్యలపై పోరాటం మాకు ముఖ్యం. స్పీకర్,డిప్యూటీ స్పీకర్ శాసన సభకు పవిత్రత లేకుండా చేశారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా మార్చి శునకానందం పొందుతున్నారు.మంచి మిత్రుడు అని వైఎస్ గురించి చంద్రబాబు చెబుతాడు. మరి ఆయన పేరుపై ఎందుకంత కోపం. శాసన సభ్యుల వేసిన స్కిట్స్‌లో కూడా జగన్ పేరు మర్చిపోలేకపోయారు. ఆ స్కిట్‌లో చంద్రబాబుకు శకుని పాత్ర ఇస్తే బాగుండేది. ఆయన శకుని పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారు' అని సెటైర్లు వేశారు.

## ఏపీలో ఆపరేషన్ గరుడ..

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ప్రకాశం జిల్లాలో ఆపరేషన్ గరుడలో భాగంగా ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఆధ్వర్యంలో జిల్లాలో మెడికల్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుల్లో అధికారులు సోదాలు చేస్తున్నారు.

కడప: నగరంలో ఆపరేషన్ గరుడ జోరుగా సాగుతోంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు మెడికల్ షాప్‌లపై దాడులు చేస్తున్నారు. డీజీపీ ఆదేశాల మేరకు ఏఎస్పీ శ్రీనివాసుల రావు ఆధ్వర్యంలో దాడులు జరుగుతున్నాయి. కడపలోని మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కడప, ప్రొద్దుటూరు, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, మదనపల్లెలో దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ దుకాణాల్లో సరైన రికార్డులు ఉన్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించామన్నారు. మత్తును కలిగించే మందులు అమ్మడం నేరం కాకపోయినా వైద్యుల పర్యవేక్షణ, ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడం నేరమని తెలిపారు. పలు మెడికల్ దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

నెల్లూరు: నగరంలో కెమిస్ట్రీ అండ్ డ్రగ్ దుకాణాలపై విజిలెన్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. యువకులకు మత్తు పదార్థాల అక్రమ అమ్మకాలను అడ్డుకోవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ షాపులలో మత్తు మాత్రలు అక్రమంగా అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిలెన్స్, డ్రగ్స్ కంట్రోలర్ శాఖ, పోలీసుశాఖ ఆకస్మిక తనిఖీలతో మందుల షాపు దుకాణాదారులు ఖంగుతిన్నారు.

అనంతపురం: విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్, డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపుల్లో సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. నగరంలోని సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, శ్రీ కంఠం సర్కిల్‌లలో ఒకే సమయంలో మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. మెడికల్ షాపుల్లోని బిల్లులను, అనధికార మందులను వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా మెడికల్ షాపుల్లో దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ప్రసాద్ వివరాలను వెల్లడించారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. శ్యాంపుల్ డ్రగ్స్ అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ఆర్ఎక్స్ (%చీ=ఇ%) డ్రగ్స్‌ను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని.. వీటి వివరాలను ఆరా తీస్తున్నామని ప్రసాద్ వెల్లడించారు. రాజమండ్రి: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు, మందుల షాపులపై విజిలెన్స్ , డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఈగల్ బృందాలు దాడులు నిర్వహించారు. రాజమండ్రి గణేష్ చౌక్ తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడీ నాగమణి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు, మత్తు మందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టుకున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్‌ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం అందిందని విజిలెన్స్ ఎస్పీ స్నేహిత తెలిపారు. అందుకే డీజీపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సిరఫ్‌లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తూర్పుగోదావరి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ స్నేహిత హెచ్చరించారు.

విజయవాడ: నగర వ్యాప్తంగా మెడికల్ షాపులపై ఈగల్ టీమ్ దాడులు నిర్వహించారు. ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ ఆధ్వర్యంలో దాడులు కొనసాగాయి. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహిస్తున్నామని.. మొత్తం 100 టీమ్స్‌తో దాడులు చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఈగల్ టీమ్ ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి అందుబాటులో లేకపోవడంతో మత్తు టాబ్లెట్స్‌కు బానిసలుగా మారుతున్నారన్నారు. మెడికల్ షాపు నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ అమ్ముతున్నారన్నారు. యువత మత్తు టాబ్లెట్స్ తీసుకొని మత్తులో జోగుతున్నారని, మత్తులో యువత నేరాలవైపు అడుగులు వేసే అవకాశం ఉందని తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ మెడికల్ షాప్ నిర్వాహకులు అమ్మితే చట్టపరమైన చర్యలు చేపడుతామని.. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని రవికృష్ణ హెచ్చరించారు.

శ్రీకాకుళం: జిల్లాలో పలు మెడికల్ షాపుల్లో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో నాలుగు చోట్ల డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఏలూరు జిల్లా : ద్వారకాతిరుమల మెడికల్ షాపులలో డ్రగ్, విజిలెన్స్, పోలీస్, ఈగల్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. కర్నూలు: జిల్లాలోని నంద్యాల ఆదోనిలో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## మరింత సమర్థవంతంగా
# ఉపాధి హామీ పథకం అమలు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)

ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల అభివృద్ధి, రైతుల అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి సంకల్పించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విజయవాడ కార్యాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫారం పాండ్లు ఏర్పాట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతి, గోకులాల నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక వరం అని, ఈ పథకం ద్వారా 57.91 లక్షల కుటుంబాలకు చెందిన 97.42 లక్షల మంది ఉపాధి కూలీలకు వారి సొంత గ్రామాల్లోనే రోజువారి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి దాకా 23.47 కోట్ల పనిదినాలు కల్పించామన్నారు. 4.24 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద మొత్తం 9561 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం, అందులో 5991 కోట్ల రూపాయలు ఉపాధి కూలీలకు, 3570 కోట్ల రూపాయలు మెటీరియల్ కింద ఖర్చు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కి.మీ.ల సిసి రోడ్లను మొదలు పెట్టి, 3,346 కి.మీ.ల సిసి రోడ్లను ఇప్పటి వరకు పూర్తి చేయడం జరిగిందని, తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పండుగ సందర్భంగా మార్చి 29వ తేది నుండి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సిసి రోడ్లను రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సుస్థిర ఆస్తుల కల్పన, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం లో 22,500 గోకులాలు మొదలు పెట్టి, ఇప్పటి దాక 19,325 గోకులాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గోకులాల వల్ల గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి, పాల ఉత్పాదకత సగటున ఒక్కో పశువుకు రోజుకు 2 లీటర్లు పెరిగిందని, ఫలితంగా ప్రతి రైతుకు నెలకు 12 వేల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మార్చి 22 తేదిన 1,55,000 ఫారం పాండ్లను రైతుల పొలాల్లో చేపట్టి ఒక టిఎంసి నీటిని సంరక్షించేలా ముందుకు వెళ్ళాలని, ప్రస్తుతం తవ్వే ఫారం పాండ్లు కేవలం నీటి నిల్వకే కాకుండా రైతులకు ఆదాయం ఇచ్చే "పంట సంజీవని" లా మార్పు చేస్తున్నామన్నారు. ఈ ఫారం పాండ్ల నిర్మాణం వలన రైతులకు అనేక లాభాలున్నాయి. వర్షపు నీటిని సేకరించి, పొలాలకు అవసరమైన సమయంలో వాడుకోవచ్చన్నారు. రైతులను చైతన్య పరిచి త్వరతిగతిన ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 1.55 లక్షల ఫారం పాండ్లను పూర్తి చేయాలన్నారు. అలాగే ఏప్రిల్, మే, జూన్ నెలలో పెద్ద ఎత్తున హాజరయ్యే కూలీలకు పని ఇవ్వడానికి అధికార యంత్రాంగం సమాయత్తంగా వుండాలి. వేసవి కాలంలో పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు తీసుకోవలసిన జాగ్రత్తలు పని సమయాలు కూలీల సౌలభ్యం మేరకు ఉండాలని సూచించారు. సగటు కూలి రేటును రూ.300లకు పెంచేలా కూలీలకు, మేట్లకు అవగాహన పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. వేతన పర్యవేక్షణ కమిటీలను (డబ్ల్యుఎంసి) ఏర్పాటు చేసి సగటు కూలి రేటును పెంచడానికి చర్యలు తీసుకోవడం తో పాటు అవినీతిని తగ్గించడానికి ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అవినీతికి పాల్పడిన సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించడం, శాఖాపరమైన చర్యలు చేపట్టి జవాబుదారీతనం పెంచుతున్నామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో పారదర్శకతతో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 21)



మండలంలోని గార్లదిన్నె గ్రామంలో వెలిగొండ లో కొలువై ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సరాలు కొద్ది రోజులుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఒంగోలు వృషభ రాజుల ప్రదర్శనను ఆయన తిలకించారు. ఎడ్ల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, వెలుగొండ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జవ్వాజి భాషాపతి నాయుడు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జున, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

4

కోట్లాది రూపాయిల సీఎంఆర్‌ఎఫ్ నిధులతో పేద ప్రాణాలకు అండ

నియోజకవర్గ స్థాయిలో సాధికార సారథుల సేవలు భేష్

క్షేత స్థాయి పర్యటనలతోనే టీడీపీ బలోపేతం

80 మందికి సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

# ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 21)



ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇచ్చిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజావేదిక నిర్వహించారు. ముందుగా 80 మంది లబ్ధిదారులకు రూ.39 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు రూ.9 లక్షల విలువైన ఎల్వోసీలను ఇద్దరికి అందజేశారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... అనారోగ్య సమస్యల వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లకిందులవుతాయని, ఆస్పత్రుల ఖర్చులతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బడుగు, బలహీన, అల్పాదాయ వర్గాల ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టామని వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వందలాది మందికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు 439 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**సాధికార సారథులతో పార్టీ మరింత బలోపేతం**

తెలుగుదేశం పార్టీని బలోపేతం దిశగా సాధికార సారథులు మరింత కృషి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో సాధికార సారథులు పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారని

4

# ఒంగోలులో డ్రగ్ అధికారుల సోదాలు

### పలు మెడికల్ షాపులు, స్టాక్ పాయింట్‌లో భారీ ఎత్తున సోదాలు చేపట్టిన డ్రగ్ కంట్రోల్ అధికారి సంధ్య విజిలెన్స్ అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)



రాష్ట్ర వ్యాప్త తనిఖీల్లో భాగంగా ఈగల్ టీం, విజిలెన్స్, డ్రగ్స్ , స్పెషల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఒంగోలులోని 5 మెడికల్ షాపులు, టంగుటూరు 1, మార్కాపురం 1, ఖమ్మం 2, టోటల్ 9, హెూల్సెల్ స్టాక్ పాయింట్‌లల్లో ఒంగోలు డ్రగ్ ఇన్స్పెక్టర్ సంధ్య ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఇటీవల కడపలో మత్తుకు సంబంధించిన డ్రగ్స్ పెద్దఎత్తున యువత వాడుతున్నట్లు ప్రచారం కావడంతో అసెంబ్లీలో సైతం దీనిపై చర్చ జరిగిన నేపథ్యంలో స్టేట్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సీరియస్ గా తీసుకుని జిల్లా యంత్రాంగానికి పురమాయించినట్లు తెలుస్తుంది. ఈనేపథ్యంలో ఒంగోలు సాయిబాబా టెంపుల్ ఎదురు, 60 అడుగుల రోడ్డు స్టాక్ పాయింట్‌తో సహా పలు షాపుల్లో సీరియస్ గా తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ ప్రి స్క్రిప్షన్ లేకుండా మందులు కాఫ్ సిరప్స్ భారీగా అమ్మకాలు జరుగుతున్నట్లు డ్రగ్స్ అధికారుల దృష్టికి పిర్యాదులు అందినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రిస్క్రిప్షన్ లేకుండా సైకోటిక్ డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పలుచోట్ల తనిఖీలు ముమ్మరం చేసారు. మత్తు కలిగించే ఆల్ప్రాజోలమ్, ట్రెమడాల్ వంటి సైకోటిక్ డ్రగ్స్ విక్రయాలు పెరగడంతో ఈగల్ టీమ్ దాడులు చేస్తుంది. మత్తు కలిగించే ఇంజెక్షన్లు, సిరప్లు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కొన్నిచోట్ల అనధికారికంగా ఇళ్లల్లోనే స్టాక్ పెట్టుకుని, సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒంగోలు నగరంలోనే ఇటువంటి ఇల్లీగల్ అమ్మకాలు జరుగుతుంటే, అస్సలు అధికారుల పర్యవేక్షణే లేని రూరల్ గ్రామాల్లో ఇంకెన్ని అమ్మకాలు జరుగుతాయో అర్థంచేసుకోవచ్చు. ఈసందర్భంగా (తరువాయి 4లో...)



# బెట్టింగ్‌ల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి

### జిల్లాలో క్రికెట్ బెట్టింగు నిర్వాహకులు, పందెం రాయుళ్లపై ప్రత్యేక నిఘా

### క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)




అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టడం జరిగిందని, క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడే కొంత మంది వ్యక్తులను గుర్తించడం కూడా జరిగిందన్నారు. క్రికెట్ బెట్టింగులతో సంబంధాలు ఉన్న పాత నేరస్తులను కూడా బౌండోవర్ కేసులు నమోదు చేయటం జరిగిందని, యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధం, ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై జాగ్రత్తగా ఉండాలని, అవి మోసపూరితంగా ఉండవచ్చునని, క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదని, క్రికెట్ బెట్టింగు యాప్ లలో బాల్ టు బాల్ పందేలు వేసే వీలుండటం, ఆకర్షణీయమైన మాటలు నమ్మి అత్యాశకు పోయి జీవితాలు నాశనం చేసుకోకూడని, శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టాలని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. అమాయకులను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. బెట్టింగ్ వెబ్‌సైట్, యాప్స్ పై నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని, (తరువాయి 4లో...)

# ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల







# వీరేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 21)**

మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కె వెంకట సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరావు, మండల తహసిల్దార్ టి శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిని మీ తిరుమల జ్యోతి, గ్రామ సెక్రెటరీ సుమలత, రైతులు లక్కంరాజు నరేష్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి కొనుగోలు కేంద్రం చాగల్లు వద్ద అమ్ముకోవాల్సినదిగా వారికి ప్రభుత్వం వారు క్వింటాకి రూ.2,320 మద్దతు ధర కల్పించుట జరుగుతుందని తెలిపారు. రైతులందరూ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ తిరుమలరావు హాజరయ్యారు. వ్యవసాయ శాఖ వారు రైతు అమ్ముకోవాల్సిన వరి ధాన్యానికి కోపం కూపన్ జనరేట్ చేసి రైతుకు ఇవ్వడం జరుగుతుంది. తదుపరి పిఏసిఎస్ ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లుకు తరలించడం జరుగుతుంది.

# ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా




ప్రశంసించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరమో వారికి తెలుసని చెప్పారు. పథకాలు అందని వారికి, సీఎంఆర్ఎఫ్ అవసరమైన వారిని సాధికార సారథులే గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న మొత్తం 4,500 మంది సాధికార సారథులను పార్టీ సభ్యులు కూడా సమన్వయం చేసుకుని గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. నెలలో ఒక రోజు అందరూ కలిసి సమావేశం అయ్యి అన్ని విషయాలూ చర్చించాలని చెప్పారు. అదే విధంగా సాధికార సారథులను ఎవరూ తక్కువ చేయకూడదని, గత ఎన్నికల్లో వారంతా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించారని గుర్తు చేశారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే తెలుగు దేశం పార్టీకి ఎదురు ఉండదని తెలిపారు.

# బెట్టింగ్‌ల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి

నిర్వాహకులను కూడా గుర్తించటం, వారి యొక్క బ్యాంకు అకౌంట్స్ మరియు ప్రాపర్టీ ని కూడా సీజ్ చేయటంతో పాటు ఆ అకౌంట్స్ డబ్బులు బదిలీలను పరిశీలించటం జరుగుతుందన్నారు. ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 112, 100కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు 9121102266 సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీకి కూడా స్వయంగా తెలియచేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి **వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.**

# ఒంగోలులో డ్రగ్ అధికారుల సోదాలు



ఒంగోల్లో జరిగిన ఈతనిఖీల సమాచారం మెడికల్ షాపుల అసోసియేషన్స్ ద్వారా అప్రమత్త మైనట్లు తెలుస్తుంది. ఈ తనిఖీల్లో ఎస్బి ఎస్సై అంకరాజు, లీగల్ టీం హెడ్ కానిస్టేబుల్ మునాఫ్, డ్రగ్స్ విజిలెన్స్ సిఐ రవిబాబు, ఎస్ఐ నాగేశ్వరరావు, ఎస్బి పోలీస్ అండ్ ఈగల్ టీం, తదితరులు పాల్గొన్నారు.

# మరింత సమర్థవంతంగా ఉపాధి హామీ పథకం అమలు




# ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 21)**

అడవులు ఆహార భద్రతకు చాలా ముఖ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు "అడవులు - ఆహారము" అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ అడవులు పండ్లు,గింజలు,వేర్లు,అడవి మాంసం, శిలీంధ్రాలు, కీటకాలు మరియు ఇతర తినదగిన మొక్కలను అందిస్తాయని ఇవి ఆహార భద్రతకు ,పోషకాలను అందించడానికి సహాయపడతాయని అన్నారు.అడవులు ప్రజల జీవనోపాధికి సహాయప డతాయని అడవులు ఆహారం, ఇంధనం, మందులు, ఇతర వనరులను అంది స్తాయని అన్నారు. పి సి పల్లి మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవి మాట్లాడుతూ అడవులు గాలిని శుభ్రం చేయటం, నీటి చక్రాలను నియంత్రించటం మరియు వాతావరణ మార్పుల నుంచి రక్షించటం ద్వారా పర్యావరణ సేవల ద్వారా ఆహార భద్రతకు సహాయపడతాయని తెలిపారు.అడవులను రక్షించడం ద్వారా, మనం ఆహార భద్రత, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చునని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని, అడవులను సంరక్షించుకోవాలని అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి సర్పంచ్ తెలుగుదేశం పార్టీలో చేరిక

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 21)**

మండలంలోని పెద్దనాగులవరం పంచాయితీ గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద నాగులవరం గ్రామ సర్పంచ్ ఓర్సు వీరబాబుతో పాటు ఆరుగురు వార్డు మెంబర్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల కమిట్మెంట్ ఉన్నవారు ఎవరైనా పార్టీలో చేరవచ్చు అని అన్నారు. పెద్ద నాగులవరం సర్పంచ్, వార్డ్ మెంబర్లు తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషమన్నారు. దీని ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ రామాంజనయులు రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# మాజీ జెడ్పిటిసి మోరుపోయిన హుస్సేన్‌రావు

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 21)**

పామూరు మండల పరిధిలోని మోపాడు బంగ్లా లక్ష్మీ నరసింహ పురం గ్రామంలో టిడిపి నాయకులు మోరు బోయిన హుస్సేన్ రావు గుండెపోటుతో మరణించారు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి డాక్టర్ ఆకుపాటి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయిబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు సరైన సమయంలో వైద్యం అందించాలి

## నెలకు రెండు పర్యాయాలు, ఈసీజీ పరీక్షలు, ఎఫ్‌డిపి కార్యక్రమం ద్వారా చేయాలి

## మాతృమరణాల పై సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి ఛాంబర్ నందు ఇటీవల సంభవించిన మాతృమరణాల పై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ఏఎన్ఎంలు, సిహెచ్‌వోలు ప్రమాద సంకేతం గల గర్భిణీస్త్రీలను అనగా అనీమియా, అధికరక్తపోటు, మధుమేహం, ఎపిలెప్సీ, , ప్రసవ పూర్వ రక్తస్రావంతో బాధపడుచున్న వారిని సకాలంలో గుర్తించి వారికీ సరైన సమయంలో వైద్య సేవలు అందించటం ద్వారా మాతృ మరణములు నివారించవచ్చునని తెలిపారు. ప్రతి గర్భిణీస్త్రీకి నెలకు రెండు పర్యాయాలు, ఈసీజీ పరీక్షలను ఎఫ్.డి.పి కార్యక్రమం ద్వారా చేయవలిసిందిగా ఆదేశించారు. సకాలంలో అంగన్‌వాడీ కేంద్రంలో అందించు పౌష్టక ఆహారాన్ని విధిగా గర్భిణులు తీసుకున్నచో మాతృ మరణములు నివారించవచ్చునని తెలిపారు. ప్రకాశం జిల్లా పరిధిలోని మాతృమరణములు సంభవించిన అందుకు కారకులైన సిబ్బందిపై తగు శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. గర్భిణీస్త్రీల వివరాలను సకాలంలో యంసిపి కార్డు ఆర్‌సిహెచ్ రిజిస్టర్, పోర్టల్, అభా డిజిటల్ యాప్ నందు నమోదు చేయాలని ఆదేశించారు. గుర్తించిన ప్రమాద సంకేతముగల గర్భిణుల వివరాలను ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పర్యవేక్షకులకు కేటాయించి వారు ప్రసవించు వరకు వారికి వైద్య సేవలు అందించటం ద్వారా మాతృమరణములు నివారించ వచ్చునని తెలిపారు. ప్రమాద సంకేతముగల గర్భిణిలకు ప్రతి నెల మధుమేహము, రక్తపోటు, ఇతర రుగ్మతలను గుర్తించి వారిని వెంటనే దగ్గరలోని సామజిక ఆరోగ్య కేంద్రము, ఏరియా ఆసుపత్రి లేఖ సర్వజన ఆసుపత్రికి పంపి అక్కడ ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల ద్వార సేవలు అందించటం ద్వారా మాతృమరణములు నివారించవచ్చునని తెలిపారు. సర్వజన ఆసుపత్రి గర్భకోస వ్యాధుల వైద్య నిపుణుల డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రమాద సంకేతముగల గర్భిణీస్త్రీలకు ఏడవ మాసం నుండి అన్ని రక్త పరీక్షలు చేయడం ద్వార మాతృమరణములు నివారించవచ్చునని తెలిపారు. ప్రాదమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సిబ్బంది ప్రజలకు ప్రమాద సంకేతముగల గర్భిణీస్త్రీలను అనగా అనీమియా, అధికరక్తపోటు, మధుమేహము, ఎపిలెప్సీ, ప్రసవ పూర్వ రక్తస్రావముతో బాధపడుచున్న వారికీ సంబంధించిన వ్యాధుల గురించి అవగాహన కలిపించడం ద్వారా మాతృమరణాలు నివారించవచ్చునని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సామజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రి లేఖ సర్వజన ఆసుపత్రికి గర్భిణీస్త్రీలను పంపునపుడు ముందుగ వారికి అన్ని ముఖ్యమైన పరీక్షలను చేయుట ద్వార గర్భిణీస్త్రీలను కాపాడవచ్చునని మత్తు వైద్య నిపుణులు తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ కర్త డాక్టర్ సూరిబాబు మాట్లాడుతూ సామజిక ఆరోగ్య కేంద్రము, ఏరియా ఆసుపత్రి లేఖ సర్వజన ఆసుపత్రికి గర్భిణీస్త్రీలను పంపునపుడు వారికి అందించవలిసిన అన్ని సేవలు సకాలములో అందించుటకు సిద్ధముగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన ఐఎంఎ, ఫోగ్సి ప్రతినిధులు డాక్టర్ జాలాది మనిబాబు, డాక్టర్ కమలని ఉద్దేశించి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ వారి అసోసియేషన్ నందు గల అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయమునకు పంపించాల్సిన అన్ని రిపోర్ట్స్ అనగా జనన మరణ, సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల నివేదికలను సకాలములో పంపుటకు సహకరించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రములో డాక్టర్ పి పద్మజ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని, డాక్టర్ అనంత కుమారి, డాక్టర్ చలపతి, డాక్టర్ శిరీష ప్రియదర్శిని, సుగుణమ్మ డి.పి.హెచ్.యన్.ఓ. డి.శ్రీనివాసులు మాస్ మీడియాధికారి, అర్ధవీడు ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ జవహర్ కుమార్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులతో బోర్డు అధికారుల కుమ్మక్కు పొగాకు రైతులను మోసం చేస్తున్నారు



### పొగాకు రైతులకు వైసీపీ అండగా ఉంటుంది

### ఒంగోలు అసెంబ్లీ ఇన్చార్జ్ చుండూరు రవిబాబు

### వైసిపి రైతు సంఘ నాయకులతో మీడియా సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)

ఇటీవల టుబాకో బోర్డు పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైన నేపథ్యంలో టుబాకో బోర్డు అధికారులు రేటు విషయంలో రైతులను మోసం చేస్తున్నారని అంతర్జాతీయంగా మార్కెట్ తగ్గిందని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని, తక్కువధరకే కొంటూ రైతులను దోపిడీ చేస్తున్నారని వైసీపీ ఒంగోలు ఇంచార్జి చుండూరి రవిబాబు అన్నారు. వైసీపీ కార్యాయాలంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యాపారస్థుతో కుమ్మక్కయ్ మార్కెట్లో రేటు తగ్గిస్తున్నారన్నారు. అంతర్జాతీయంగా మార్కెట్ లో మూడోందల రూపాయలపైనే పొగాకు అమ్ముతుందని అన్నారు. రైతులు తొందరపడి అమ్ముకోవద్దని సూచించారు.పొగాకు రైతులకు వైసీపీ అండగా ఉంటుందని అన్నారు. అంతర్జీతీయంగా మార్కెట్ లేదని రైతులను రైతులను ఆందోళనకు గురించేసి వారివద్ద తక్కువ రేటుకు అమ్ముతున్నారని ఆరోపించారు. పొగాకు బోర్డు అధికారులు రైతుల్లో అపనమ్మకం కలిగిస్తూ ముందుగా అమ్ముకునేందుకు రైతులను ఉసిగొలపుతున్నారని అన్నారు. పొగాకు బోర్డు మాజీ సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. గతంలో రైతుపండించిన పంటకు గిట్టుబాటుదర కల్పించడంలో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తరువాతేనన్నారు. కంది, సెనగ, మిర్చి కి ఇంతవరకూ గిట్టుబాటు ధరకల్పించడంలో నేటి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతుపండించినపంటను 30 శాంతం కొన్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనూహ్యంగా పంట ఖర్చులు పెరిగిపోయాయన్నారు. ఇంతవరకూ గిట్టుబాటు ధరకల్పించకుండా నిర్లక్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. గిట్టుబాటుధరకోసం వైసిపి ముందుండి పోరాడుతుందన్నారు.రాష్ట్ర నాయకులు కే వి రమణా రెడ్డి, ఒంగోలు పార్టీ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు, ఎన్‌జీపాడు పార్టీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, మహిళ అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, యస్ యన్ పాడు అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, బొట్ల సుబ్బారావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ సమావేశాలు ఎలా నిర్వహించాలో తెలుసుకో జగన్

### మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 21)

శాసనసభ సమావేశాలను ఎలా నిర్వహించాలో కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు ముగిసిన సమావేశాల తీరు చూసి జగన్ లాంటి నాయకులు నేర్చుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు.శుక్రవారం ఆయన ఆఫీసులో విలేఖరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే సభ హుందాగా, పద్ధతిగా నడుస్తుందని యాగంటి అభిప్రాయపడ్డారు.గత అయిదేళ్లు కౌరవ సభలా ఉండేదని, ఇప్పుడు గౌరవ సభలా ఉందని ప్రజలు సైతం వ్యాఖ్యానిస్తున్నారు అంటే శాసనసభా సమావేశాలను వైసీపీ ఎంత భ్రష్టు పట్టించిందో అర్థం అవుతుందన్నారు. ప్రతిపక్షం లేదని తెలిసీ కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషించడం చూస్తే ఇది కదా బాధ్యత కలిగిన ప్రభుత్వం అంటే అని ఎవరికైనా అనిపిస్తుందని అన్నారు.బడ్జెట్ కూడా అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఐదేళ్ళ వైసీపీ పాలనలో సమావేశాలు అరా కొర మాత్రమే జరిగేవని.అవి కూడా " పర నింద..ఆత్మ స్థుతిగా" సాగేవన్నారు. మరీ నీచంగా గౌరవ సభలో రాజకీయాలకు సంబంధం లేని మహిళలను కూడా ఇష్టారీతిగ మాట్లాడారని, దీన్ని ప్రజలు ఎన్నటికీ క్షమించరాని అన్నారు.ఇప్పుడు కూడా వైసీపీ పార్టీలో గాని,నాయకత్వంలో గానీ ఎటువంటి మార్పు లేకపోవడం శోచనీయం అన్నారు. ప్రజా క్షేత్రంలో గౌరవంగా గెలిచిన వైసీపీ ఎంఎల్ఏ లు హుందాగా సభకు వచ్చి, ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి తప్పించుకు తిరగడం ఏంటని యాగంటి ప్రశ్నించారు.దొరల్లా రాకుండా దొంగల్లా అసెంబ్లీకి రావడం.సంతకాలు చేసి చెక్కేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇలాంటి ఎంఎల్ఏ లకు జీత, బత్యాలు తీసుకునే అర్హతే లేదని ఆయన తేల్చి పడేశారు. ఇలాంటి వ్యవహారాల వల్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి వన్ టైమ్ ముఖ్యమంత్రిగా మిగిలి పోయి భవిష్యత్తరాల నాయకులకు " నాయకుడు ఎలా ఉండకూడదు " అన్న ప్రశ్నకు ఉదాహరణగా నిలుస్తాడని యాగంటి చమత్కరించారు. ఇప్పటికీ మించి పోయిందేమి లేదని.మాజీ ముఖ్యమంత్రి తో సహా మిగతా ఎంఎల్ఏ లు ఈ దఫా సమావేశాల్లో పాల్గొని పాఠాలు నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు తిక్క కొండలు,దర్భాకుల ప్రసాద్, బొట్టు కోటేశ్వరరావు, గాజుల అంజనేయులు, మస్తాన్, మల్లెల శివ, దేవరసెట్టి బ్రహ్మం,దేవళ్ళ సదా తదితరులు పాల్గొన్నారు.

## శిద్దా యాత్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ







(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, మార్చి 21)

శ్రీ సువర్చ లా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి 55వ వార్షిక తిరునాళ్ల మహెూత్సవం సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ ఆదేశాల మేరకు మండాది సుబ్బారావు కురిచేడు రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడిదగ్గర పులిహోర, కేసరి, పెరుగు అన్నం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శిద్దా యాత్ అనిల్, వీర కొండలు, లోకేష్, వెంకట్రావు, శ్రీనుబాబు, వెంగయ్య, విష్ణు పాల్గొన్నారు.

## కాపులకు స్వయం ఉపాధి పథకం లబ్ధిదారులకు వయోపరిమితి పెంచాలి

### నియోజవర్గ జేఏసీ నాయకుడు తాటి యల్లమంద



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 21)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకం లబ్ధిదారులకు అన్ని కులాల వారికి 21 నుంచి 60 సంవత్సరాలు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిందన్నారు, అయితే తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులస్తులకు 21 నుంచి 50 సంవత్సరాలు వరకు వయసు మాత్రమే పరిమితి చేయటం ఎంతవరకు సబబు అని ఇతర కులాల వారికి ఇచ్చినట్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వయోపరిమితి 21 నుంచి 60 సంవత్సరాలు వరకు పెంచవలెనని నియోజకవర్గ జేఏసీ నాయకుడు తాటి యల్లమంద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ హాస్టలను కనిగిరిలోనే కొనసాగించాలి

### దళిత ప్రజా సంఘాల వినతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 21)

కనిగిరిలోని ఎస్సీ హాస్టలను కనిగిరిలోనే కొనసాగించాలని కోరుతూ దళిత ప్రజా సంఘాలు కనిగిరిలోని ఏఎస్డబ్ల్యూఓ శివ నాయక్‌కి శుక్రవారం అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు, కటికల అగస్టీన్, గుడిపాటి పల్లి ఎంపీటీసీ నాగేశ్వరరావు, పలుకూరి భాస్కర్, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ కనిగిరి ఎల్సిపి ఇన్చార్జ్ దమ్ము వెంకటేష్, వేము వెంకయ్య, కల్లు వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదారులకు భరోసా కలిగేలా విధులు ఉండాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, మార్చి 21)

తాళ్లూరు, ముండ్లమూరు పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ స్టేషన్‌కు బాధతో వచ్చే ఫిర్యాదారులకు భరోసా కలిగేలా విధులు ఉండాలని సూచించారు. నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి తాళ్లూరు, ముండ్లమూరు పియస్‌లను శుక్రవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రం, స్టేషన్ పరిసరాలను, పాత పోలీస్ స్టేషన్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషనలలో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, పిల్లలకు సంబంధించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడునడత కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు శక్తి యాప్, సైబర్ మోసలపై, మాదకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై, రోడ్డు భద్రత నియమాలు మరియు హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలాన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, తాళ్లూరు ఎస్‌ఐ మల్లికార్జున, సిబ్బంది ఉన్నారు.

# శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 21)

కంభం పట్టణంలోని వాసవి విద్యా సంస్థలలోని విద్యార్థినులకు కంభం ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో శక్తి టీమ్ కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై ఎస్సై అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ఎలా పని చేస్తుందో విద్యార్థినులకు వివరించారు. అలాగే మీరు పాఠశాలకి వచ్చి పోయే



క్రమంలో జాగ్రత్తలు పాటించాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించి ఎవరిపై ఎలాంటి అనుమానం కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థినులు బాగా చదువుకుని అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మీరు బాగా చదువుకొని మీ తల్లితండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలని ఎస్ఐ నరసింహారావు విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల డిమాండ్‌పై వైద్య అధికారికి వినతి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 21)

ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని యు. లక్ష్మీదేవి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు హనుమంతునిపాడు ప్రభుత్వ వైద్యశాల నందు విధి నిర్వహణలో ఉన్న డాక్టర్‌కి తమ కోరికల పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గత ఏడు సంవత్సరాల కాలంలో కేవలం 1000 రూపాయలు మాత్రమే వేతనాలు పెంచారని, అనేక ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆశ సమస్యలపై స్పందించడం లేదన్నారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆశ వర్కర్లను రెగ్యులర్‌గా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు గాని నియమించాలని, దేశవ్యాప్తంగా ఒకే రకమైన పని పరిస్థితులు ఉండాలని, చట్టబద్ధమైనటువంటి సౌకర్యాలు కల్పించాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ఈ సందర్భంగా వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిజిబెత్ రాణి, రోతమ్మ, రోజని, లోయసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ అవర్ పాటిద్దాం

## భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టిద్దాం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 21)

మార్చి 22న శనివారం ఎర్త్ అవర్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన మేరకు శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ ఆవరణలో పురపాలక శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేలు జోసఫ్ మాట్లడుతూ ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా మార్చి 22 శనివారం రాత్రి 8.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు అన్ని అనవసరమైన లైట్లను ఆపివేయడం ద్వారా 'ఎర్త్ అవర్'ను పాటించాలని కోరారు. ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందగా ఆపివేయడం ద్వారా ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేస్తుందని, పరిరక్షణ, స్థిరమైన పద్ధతులను దృష్టికి తీసుకురావడానికి, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి సహాయపడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ప్రసాద్, శానిటేరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యమ నాయకులు అప్పారి వెంకటస్వామికి ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 21)

గిద్దలూరు డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలు సంయుక్తంగా గిద్దలూరు యూటిఎఫ్ ఆఫీసు నందు నిర్వహించిన సమావేశానికి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి యం.సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. హాజరైన సభ్యులు అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యూటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి 25 సంవత్సరాల పాటు పని చేశారన్నారు. ఉపాధ్యాయ లోకానికి విస్తృతమైన సేవలు అందించారని, యూటీఎఫ్ సంఘ బలోపేతానికి అవిరామ కృషి చేశారని, తన 14 సంవత్సరాల సర్వీస్ ను కూడా వదులుకొని సంఘానికి విస్తృతమైన సేవలు అందించిన గొప్ప ఉద్యమ నాయకుడని అన్నారు. ఉపాధ్యాయులకు డైరీలు, జీవోల ప్రచురణ పుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు ముఖ్యమైన స్టడీ మెటీరియల్స్ తయారు చేయించే కార్యక్రమాలల్లో క్రియాశీలకంగా పాల్గొన్నరన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, యూటీఎఫ్ నాయకులు జయ చంద్రారెడ్డి, ట్రెజరర్ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలి

## ఎమ్మెల్యే దామచర్ల సతీమణి నాగసత్యలత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)



ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సతీమణి నాగసత్యలత ఆకాంక్షించారు. దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల 41వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఏది మంచి, ఏది చెడు గ్రహించుకునే స్థాయిలో మీరు ఉన్నారని, ఈ సమయంలో మీరు తీసుకునే నిర్ణయాలు మీ భవిషత్ ను నిర్దేశిస్తాయని తెలిపారు. మిమ్మల్ని చూసి ఈ కాలేజీ ప్రిన్సిపాల్ గర్వపడాలి, మిమ్మల్ని కన్నందుకు తల్లిదండ్రులు కూడా గర్వపడాలన్నారు. ఒంగోలు ప్రభుత్వ మహిళా కళాశాలకు అవసరమైన వసతులు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆరు నెలల్లో కల్పిస్తారని హామీ ఇచ్చారు. ముఖ్యంగా డిజిటల్ లైబ్రరీ, ఆడిటోరియం, కళాశాల వసతి గృహంలో మరో ఫ్లోర్ కట్టించేలా ఎంఎల్ఏ కృషి చేస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ 1984లో ఒంగోలులో ప్రభుత్వ మహిళా కళాశాల ప్రారంభించినట్లు చెప్పారు. మహిళా కళాశాల ఏర్పాటుకు దివంగత దామచర్ల ఆంజ నేయులు అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావుతో మాట్లాడి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాల భవనాలకు 5లక్షల రూపాయల కార్పస్ ఫండ్ ఇచ్చిన విద్యాదాత దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు దామచర్ల జనార్దన్ రావు తరఫున ఆయన సతీమణి నాగసత్యలత నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 21)

మండలంలోని పెద్ద వెంకన్న పాలెం గ్రామానికి చెందిన తుమాటి శ్రీలతకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. శ్రీలత హైదరాబాద్ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో డెలివరీ నిమిత్తం అయిన ఖర్చులు ఒక లక్ష 30 వేల రూపాయలు దానికి సంబంధించి రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేయగా శుక్రవారం నాయుడుపాలెంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి నివాసం వద్ద 64 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను శ్రీలత మామకు అందజేశారు, శ్రీలత మామ మాట్లాడుతూ మా ఇబ్బందులు తెలిసి మాకు సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి బాల వీరాంజనేయ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపిటిసి ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 21)



పామూరు పట్టణం నందు శుక్రవారం చెత్త సంపద కేంద్రంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తడి, చెత్త పొడి చెత్త వల్ల వర్మీ కంపోస్ట్ తయారవుతుందని, దానిని మొక్కలు పెంచుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఈవో అరవింద్‌రెడ్డి, అన్ని పంచాయతీ అధికారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు మెంట నరసింహం, నీరుకట్టు నాయబ్ రసూల్, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 21)

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం నూతన కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం ఉదయం దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. తొలుత నూతన కమిటీ సభ్యులు సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు అనంతరం నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. దేవస్థానం నూతన కమిటీ అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయల్ల తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కొప్పరపు వెంకట కోటా సత్యనారాయణ, కార్యదర్శి బాలు ఓబుల్‌రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన కమిటీ మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లును నూతన కమిటీ ఘనంగా సత్కరించారు.


## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)

ఒంగోలు నియోజకవర్గంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజురు చేయడం జరుగుతోందని, అందులో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలో 29 మందికి 27 లక్షల 56 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.

## సూక్ష్మ- చిన్న-మధ్యతరహా సంస్థల అభివృద్ధి పై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)

దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో “స్వావలంభన ఇండియా నిధి పథకం” ఏర్పాటుపై పరిశోధన-సర్వే-అధ్యయనం, దరఖాస్తు చేసిన సంస్థలు, కేటాయించిన, వాడిన నిధులు, విస్తరణ చర్యలు, అవగాహన కార్యక్రమాల అమలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల శాఖ సహాయక మంత్రి, సుశ్రీ శోభా కరంద్లాజే సమాధానమిస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు పెరుదలకు, పెద్ద యూనిట్లుగా మారడానికి “స్వావలంభన ఇండియా నిధి పథకం” కింద రూ.50,000 కోట్లు ఈక్విటీ ఫండ్ ఏర్పాటు చేయబడిందని, దీని కింద 28-02-2025 నాటికి దేశం మొత్తంలో 577 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు లబ్ది పొందగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 సంస్థలు లబ్ది పొందాయని తెలిపారు. ఈ పథకం కేంద్రానిది కనుక రాష్ట్రాలకు నిధులు విడుదల చేయబడవని, జాబితాలో 60 రకాల నిధులు చేర్చబడ్డాయని, 577 సంస్థలకు రూ.10,979 కోట్లు సహాయం అందజేయబడిందని, ఎన్‌వీసీఎఫ్ఎల్ సంస్థకు రూ. 1,722 కోట్లు ఇవ్వగా, రూ.1,642 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని సంస్థలు, పరిశ్రమ సంఘాలకు ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల మంత్రిత్వ శాఖ, ఎన్‌వీసీఎఫ్ఎల్ సంస్థ వర్క్ షాపులను, సమావేశాలను నిర్వహిస్తున్నాయని కేంద్రమంత్రి తెలిపారు.

# యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి

## సముద్ర తీర పరిరక్షణ, భేటీ బచావో బేటి పడావో అనే నినాదాలతో సైకిల్ ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 21)

యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ కలకత్తా నుండి కన్యాకుమారి వరకు జరుగుతున్న సిఐఎస్ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శుక్రవారం బాపట్ల జిల్లాలో ప్రవేశించి జాతీయ రహదారి 216 మార్గంలో పెనుమూడి వారధి నుండి చీరాల వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించి దారి పొడవున తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి, తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందని, మార్చి 10న సిఐఎస్ఎఫ్ రైసింగ్ డే ని పురస్కరించుకొని సముద్రతీర ప్రాంతమైన కలకత్తా నుండి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత, భేటీ బచావో బేటి పడావో, ఫిట్ ఇండియా, శుభ్రత పరిశుభ్రత, యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ రోజున జిల్లాలో ప్రవేశించడం జరిగిందని వీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి మద్దతుగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా డిఆర్ఓ గంగాధర్ గౌడ్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు. విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ దైవానంద్ మాట్లాడుతూ ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్నామని మొత్తం 85 మంది సభ్యులలో 8 మంది మహిళలు కూడా ఉన్నారని ఈరోజు బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు కూడా సాదరంగా ఆహ్వానం పలికారని పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాటు చేశారని, మేము చేస్తున్న కార్యక్రమంలో ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ధన్యవాదాలు తెలిపారు.






## జార్జి కళాశాలలో అట్టహాసంగా ప్రారంభమైన ఈఎంఈఆర్‌జీఈ 2025



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 21)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల 19 జాతీయ టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఈఎంఈ ఆర్‌జీఈ-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ రెండు రోజుల ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని జేఎన్టీయూ యూనివర్సిటీ ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏఎస్ఎన్ చక్రవర్తి, మాజీ మంత్రి, కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ జీవితంలో అంతర్భాగం అయిపోయిందని , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం లేకపోతే ప్రస్తుత ప్రపంచంలో జీవితాన్ని కొనసాగించడం కష్టమవుతుందని విద్య వైద్య , సాంకేతిక రంగాలలో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ ప్రస్థానం కొనసాగుతుందని, కనుక ప్రతి ఒక్కరు ఈ యొక్క సాంకేతికతను ఉనికిపుచ్చుకొని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథి జేఎన్టీయూకే ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ ఏ ఎస్ ఎన్.చక్రవర్తి తమకి నోటు అడ్రస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రతి ఇంజనీరింగ్ విభాగంలో కూడా ఉపయోగమేనని కానీ విద్యార్థులు వాటి యొక్క రంగాలలో అప్లికేషన్స్ ని తెలుసుకొని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎమర్జి 2025 సావనీర్ విడుదల చేశారు. ఈ సదస్సునకు మెకానికల్ జడ్జిగా డాక్టర్ తిరుపతిరెడ్డి ఆర్ జి ఎం నంద్యాల్ , డాక్టర్ ఎల్ ప్రతాపరెడ్డి, కె ఎస్ ఆర్ ఎం కడప, డాక్టర్ జె.వరప్రసాద్ సివిల్ జడ్జిగాను, జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ రాహుల్ విల్సన్ ,మల్లారెడ్డి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, ఎలక్ట్రికల్ విభాగం జడ్జిగాను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జి కన్వీనర్ డాక్టర్ సాధు నాయక్, సింపుల్‌ను అందించగా మరొక కన్వీనర్ ప్రొఫెసర్ వైవీ ఆది సత్యనారాయణ వందన సమర్పణను చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాతిపతులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు, ఎస్ జిఐటిఎన్లు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ లోన్ పై కొక్కిలిగడ్డ అసంతృప్తి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 21)

బీసీలకు సంబంధించిన పథకాలు ప్రజలకు అవగాహన కల్పించకుండా బీసీ కార్పొరేషన్ లోన్స్ గడువు ముగిసిపోయిందని అనడం చాలా బాధాకరమైన విషయం. బీసీలలోని కొందరు పేదలు,బిసి మహిళలు మా వద్దకు వచ్చి బీసీలుగా పుట్టడం మేము చేసుకున్న దౌర్భాగ్యమా? అంటూ వారి బాధను వ్యక్త పరుస్తున్నారు.బిసి కార్పొరేషన్ లోన్స్ అనౌన్స్మెంట్ చేయకుండానే అధికారులు,నాయకులు మాకు తెలియపరచకుండానే బీసీ కార్పొరేషన్ లోన్స్ గడువు ముగిసిపోయిందని చెప్పడం చాలా బాధగా ఉంది. పథకాలు పెడుతుంది ప్రచారాలకో లేదా పేద ప్రయోజనాలకు అర్థం కావడం లేదు. మీరైనా కానీ ప్రభుత్వ పెద్దలకు మా బాధను వ్యక్తపరిచి మాకు సరైన న్యాయం చేస్తారని కోరుతున్నామని కొందరు బీసీ మహిళలు, పేదలు నన్ను వచ్చి అడిగారు అయితే ఇప్పుడు బీసీ కార్పొరేషన్ లోన్స్ నే కాదు ప్రతి పథకం కూడా ప్రచారానికి మాత్రమే పరిమితై ఉన్నది. కానీ ఏ పథకం కూడా ప్రజల ముంగిట్లోకి చేరటం లేదు. కూటమి ప్రభుత్వ పెద్దలు నాయకులు అందరూ బీసీలపై దయవుంచి బీసీ కార్పొరేషన్ లోన్లను గడువు పెంచి అధికారుల ద్వారా సరైన అవగాహన కల్పించి రుణాలను వారి ముంగింట్లోకి అందిస్తారని కోరుతున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా బాపట్ల జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు తెలిపారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరించిన ఎస్సీ నాయకులు


### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 21)

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోని ఎస్సీ మాదిగ నాయకులు శుక్రవారం కందుకూరు ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ వర్గీకరణకు సహకారం అందించినందుకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య సుప్రీంకోర్టు తీర్పుతో గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిలో వర్గీకరణకు అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, సహకారం అందించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం పరిధిలోని మాదిగలందరూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకు కూటమి ప్రభుత్వానికి, రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏ పిలుపు ఇచ్చిన శిరసావహించి ఆ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషిస్తామని ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , క్రిస్టియన్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, ఎస్సీ సెల్ గుడ్లూరు మండల అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, దువ్వూరి రమేష్ చంద్ర, గడ్డం నవీన్, గౌడపేరు ప్రసాదరావు, జడ రవీంద్రబాబు, ఎండ్లూరి పుల్లయ్య, మందా పరిశుద్ధరావు, ఉచ్చులూరి నిరంజన్, ఉచ్చులూరి సుబ్బారావు, బొక్క మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల భద్రతా ఏర్పాట్లు

## పరిశీలించిన ఎస్పీ దామోదర్
### తిరునాళ్లలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా
### దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం సందర్శన











**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, మార్చి 21)**
దర్శిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా జిల్లా ఎస్పీ శుక్రవారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు క్రమ పద్ధతిలో నిలిపేయాల చూడాలని , ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులతో క్రమపద్ధతిన సమీక్ష నిర్వహించామని, అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, దర్శనంలో భక్తులు తోపులాటలు లేకుండా తిరునాళ్ల ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తిరునాళ్ల జరిగే ప్రాంతంలో సిసి కెమెరాల,డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ , డిఎస్పీ ఆఫీసు లను తనిఖీ చేశారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన మరియు శాంతి భద్రతల అంశాలపై డిఎస్పీ లక్ష్మినారాయణని ఆరా తీశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సిఐ అసన్, సర్కిల్ ఎస్ఐలు మురళి, మల్లికార్జున, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

# నగర అభివృద్ధికి సహకారం అందించాలి

## సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 21)**
ఒంగోలు ఎమ్మెల్యే బీకే కార్యాలయం నందు మున్సిపల్ శాఖ, డీడీ సోషల్ వెల్ఫేర్ అధికారులు, కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగరానికి మంజూరైన సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ రూ.6 కోట్లతో మంజూరైందని, దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కాలేజీ నందు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పుపాలెం నందు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ 3, 7లు కూడా 3.00 కోట్లతో నూతన భవనాలు మంజూరయ్యాయన్నారు. ఆ హాస్టల్స్ కూడా పీవీర్ బాయ్స్ స్కూల్ దగ్గరగా స్థలం ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మీ డివిజన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలు వుంటే త్వరగా పూర్తి చేయాలన్నారు. నగర అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరావు, డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మణ్ నాయక్, ఈఈ భాస్కర్‌రావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ1 గ్లోబల్ కాలేజీలో ఘనంగా ప్రారంభమైన గ్లోబల్ మహోత్సవ వేడుకలు

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాలేజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 21)**
స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్లోబల్ మహోత్సవ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ మీట్ 2025 వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఒంగోలుకు చెందిన క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల మార్కాపురం పట్టణానికి చెందిన ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల మధ్య, అలాగే ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, మార్కాపురం పట్టణానికి చెందిన జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య క్రికెట్ పోటీలు ఉత్సహపూరితమైన వాతావరణంలో జరిగాయి. ముందుగా ఈ పోటీలను ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. ఆటలు ఆడడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించడమే గాక ఆరోగ్యంగా జీవించేందుకు, మానసికంగా పరిణితి చెందేందుకు దోహద పడతాయని అన్నారు. గెలుపోటములను స్పోర్టీవ్ గా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో జార్జి కాలేజీ పై ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు 29 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ ఆటలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఆసిఫ్, బెస్ట్ బౌలర్‌గా అంకమ్మ రావు నిలిచారు. ఇందిరా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులపై ఒంగోలుకు చెందిన క్విజ్ కళాశాల విద్యార్థులు 52 పరుగుల తేడాతో విజయం సాధించారు. బెస్ట్ బ్యాట్స్మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రెండు అఖిల్, బెస్ట్ బౌలర్‌గా వర్ధన్ నిలిచారు. ఈ కార్యక్రమంలో ఏ 1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ మహమ్మద్ అలీబెగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్, ఎస్ కె మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పై సమీక్ష సమావేశం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 21)**
మండల కేంద్రమైన ఉలవపాడు ఉపాధిహామీ కార్యాలయంలో శుక్రవారం 81 ఉత్సవం పూర్తి 633 సామాజిక తనిఖీ బృంద సభ్యులు , ఉపాధిహామీ సిబ్బంది సమక్షంలో కన్వర్జెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో ఉలవపాడు మండలములోని 12 గ్రామ పంచాయితీలలో 2023-24వ ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులలో నాణ్యతా ప్రమాణాలు, సోషల్ ఆడిట్ సిబ్బంది తనిఖీలను చేశారు. అనంతరం గ్రామ పంచాయితీలలో జరిగిన పనుల వివరాలు , పనులలో గుర్తించిన తేడాలను గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి చివరిగా మండల పరిధిలో ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సమావేశానికి కందుకూరు క్లస్టర్ సహాయక పథక సంచాలకులు జి.బాబురావు, ఎంపీడీవో ఎన్. విజయ ఏపిఓ షేక్. హుస్సేన్, రామాంజనేయులు, సామాజిక తనిఖీ బృంద స్టేట్ రిసోర్స్ పర్సన్ నీలకంఠం ఉపాధిహామీ టిఏలు, సిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ డిఆర్‌పీలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ పై సమీక్ష సమావేశం




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 21)**
మాచర్ల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఓటర్ లిస్ట్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ స్పెషల్ అధికారి పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ గాయత్రీ దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీ నేతలు ఓటర్ లిస్ట్ పై పలు సూచనలను , సలహాలను ఆమెకు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఓటర్ కార్డులోని ఫోటోల పైన ప్రజలకు అవగాహన కలిగించాలని, ఓటర్ లిస్టులో ఎటువంటి తప్పులకు తావు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలు రాజకీయ పార్టీ నేతలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ హరిబాబు, పలువురు రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఎంపీపీ అధ్యక్ష పదవికి ఎన్నిక

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 21)**
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ విజయవాడ వారి నోటిఫికేషన్‌ను అనుసరించి త్రిపురాంతకం మండలం అధ్యక్షుని పదవికి ఎన్నిక పరోక్ష పద్ధతి ద్వారా నిర్వహించు నిమిత్తము ప్రత్యేక సమావేశము నిర్వహించారు. అనంతరం నూతన అధ్యక్షుని ఎన్నుకునేందుకు ఈ నెల 27వతేదీ న మండల పరిషత్ కార్యాలయం, త్రిపురాంతకం నందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దర్శి తిరునాళ్ల సందర్భంగా పూజలు నిర్వహించిన శిద్దా లక్ష్మీ పద్మావతి





**(షణ్ముఖ వెలుగు, దర్శి, మార్చి 21)**
దర్శి ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ సందర్భంగా మొదటిగా అద్దంకి రోడ్డులోని శ్రీ సువర్చలా ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ధర్మపత్ని శిద్దా లక్ష్మీ పద్మావతి పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కురిచేడు రోడ్‌లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ ఆర్యవైశ్య నాయకులు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రం అందజేసిన ఎస్పీ దామోదర్




**(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 21)**
చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ 9.9.2020న కోవిడ్‌తో మరణించిన స్వర్గీయ జెఎస్ఎస్ రత్నకుమార్ రావు కుమారుడు యశ్వంత్‌కి కారుణ్య నియామకం కింద బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరణించిన హెడ్ కానిస్టేబుల్ యొక్క కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ కోవిడ్ సమయంలో కోవిడ్‌తో మరణించడం బాధాకరమని, వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసుశాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. యశ్వంత్‌తో మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకొని అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, డీపీఓ సిబ్బంది రవి కిరణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com